క్లుప్తంగా

జీపీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా లక్ష్మయ్య

నవాబుపేట: తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా నవాబుపేటకు చెందిన కారోబార్ లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా శనివారం జరిగిన జిల్లా జేఏసీ కమిటీ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా(సీసీ కుంట)కు చెందిన ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షుడిగా కుర్మన్న (మద్దూర్), కార్యదర్శిగా వెంకటేశ్ (అడ్డాకుల), కోశాధికారిగా శివకుమార్(చౌడూర్), ప్రచార కార్యదర్శిగా బద్రీనాయక్(నవాబుపేట)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు తెలిపారు. పంచాయతీ కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే కార్యాచరణ రూపొందించి సమస్యలు సాధించేలా ఆందోళనకు సిద్ధమవుతామని వివరించారు. కార్యక్రమంలో నాగరాజు, నర్సింహులు, రవి, శ్రీనివాస్, స్వామి, భాస్కర్ ఉన్నారు.

వేతనాలు అందించాలి



భూత్పూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీలో పనిచేస్తున్న ఫీల్డు అసిస్టెంట్లు శనివారం ఎంపీడీఓ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డు అసిస్టెంట్లు సమావేశాన్ని బహిష్కరించారు. మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడంలేదని, ఆర్థిక ఇబ్బందులు, ఆర్థిక భారం ఎక్కువ కావడంతో తాము కుటుంబ పోషణకు ఇబ్బందులకు గురవుతున్నట్లు వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఓ విమల, ఫీల్డు అసిస్టెంట్లు నారాయణగౌడ్, కేశవులు, వెంకటయ్య, బాలమాసయ్య, శంకర్, పాండు, వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి శ్రావణమాసం ఉత్సవాలు



జడ్చర్ల టౌన్: పెద్దగుట్ట రంగనాథ ఆలయంలో ఈనెల 25నుంచి శ్రావణమాసం ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కల్వ రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం పాతబజార్ హనుమాన్ ఆలయం వద్ద ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 25న ఉదయం 9గంటలకు పాత బజార్ హనుమాన్ ఆలయం నుంచి పెద్దగుట్టపైకి కలశ ఊరేగింపు ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. గుట్టపైకి వచ్చే భక్తుల సౌకర్యార్థం గుట్టకింద నుంచి వాహన సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విక్కి, సత్యం, ఉమాశంకర్‌గౌడ్, నర్సింహాయాదవ్, పరమటయ్య, ఆనంద్, రాధిక పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్



గండీడ్: చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని పెద్దవార్వాల్ మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి అన్నారు. శనివారం పెద్దవార్వాల్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన సొంతఖర్చుతో బూట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ జానా, పీఏఎస్‌సీ డైరెక్టర్ బాలస్వామి, మాజీ చైర్మన్లు వీరన్న, రాములు, నారాయణ, వెంకటేశ్, చెన్నప్ప, భీమాజీ పాల్గొన్నారు.

27న జాంగ్ర సంఘం కమిటీ ఎన్నిక

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జాంగ్ర సంఘం నూతన కమిటీని ఈనెల 27వ తేదీన ఎన్నుకోనున్నట్లు ఆ సంఘం జిల్లా నాయకుడు నాగేందర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీల్లో ఉండాలనుకున్న వారు 20వ తేదీలోగా ఆయా పదవులకు నామినేషన్లు వేయాలని కోరారు. 27న జిల్లా కేంద్రంలోని కురిహిని శెట్టికాలనీలోని జాంగ్ర సంఘం కార్యాలయంలో ఎన్నికలు జరుగునని అదేరోజు సాయంత్రం ఎన్నికైన వారి పేర్లను ప్రకటించనున్నట్లు తెలిపారు.

ముమ్మరంగా పీఆర్టీయూ సభ్యత్వం

నవాబుపేట: మండలంలో పీఆర్టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ కార్యక్రమం శనివారం ముమ్మరంగా సాగింది. ఈ సందర్భంగా మండల కార్యవర్గం పలు పాఠశాలలో ఉపాధ్యాయులతో సంఘం సభ్యత్వం చేయించారు. ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందని నిరంతరం వారి సమస్యలకే పెద్ద పీటవేస్తూ పాటుపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు యాదయ్య, ప్రధానకార్యదర్శి విజయ్‌కుమార్‌గౌడ్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీకృష్ణసాగర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి
- కోయిలకొండలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



మహిళలకు చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి

పాలమూరు(కోయిలకొండ): మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని.. అందులో భాగంగానే మహిళాశక్తి ద్వారా పలు కార్యక్రమాలు అమలు చేస్తుందని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వీరభద్రస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి మండలంలోని మహిళా సంఘాల సభ్యులకు రూ.94,64,459 లక్షల వడ్డీలేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. వారితోపాటు ఐదుగురు ప్రమాదవశాత్తు మృతిచెందిన మహిళా సంఘాల సభ్యుల కుటుంబాలకు రూ.3, 64, 951చెక్కును అందజేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్‌కార్డులు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు రూ.10.90కోట్లతో మూడు 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి రాంపూర్, అంకిళ్ల, కోయిల్‌కొండలో శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్సీ రమేశ్, డీఆర్‌డీవో నర్సింహులు, అదనపు డీఆర్‌డీవో శారద పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

మండలంలోని పారుపల్లి ఉన్నత పాఠశాలను శనివారం మధ్యాహ్నం కలెక్టర్ విజయేందిరబోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయుల హాజరు రికార్డులను పరిశీలించారు. మౌలిక వసతులు, విద్యార్థులకు హెల్త్‌చెకప్‌లు, కంటి పరీక్షల నిర్వాహణ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. పప్పు, వెజిటేబుల్ కర్రీలు ఎలా ఉన్నాయని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల హాజరు శతాన్ని హెచ్‌ఎంను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించారు.

బీమా చెక్కు అందజేత

మిడ్జిల్: మండలంలోని మసిగొండ్లపల్లికి చెందిన జంపాల చంద్రమౌలి శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్ బీమా పాలసీ తీసుకున్నారు. ఇటీవల చంద్రమౌలి అనారోగ్యంతో మృతిచెందాడు. కంపెనీ నుంచి వచ్చిన రూ.2, 60, 842 చెక్కును అతని భార్య కవితకు ఎస్ఐ శివనాగేశ్వర్‌నాయుడు చేతుల మీదుగా శనివారం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిఒక్కరు బీమా పాలసీలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, సతీశ్, నాగరాజు, మతిన్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

మిడ్జిల్: మండలంలోని దోనూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం కంప్యూటర్ ల్యాబ్‌ను ఎంఈఓ వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన కొనసాగుతుందని అన్నారు. విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల నుంచే కంప్యూటర్‌పై అవగాహన కల్పించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తారాసింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ జగదీశ్వరి, ఉపాధ్యాయులు లక్ష్మయ్య,కృష్ణ,అంజిలమ్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే బలం

గండీడ్: ఏ పార్టీకైనా కార్యకర్తలే బలమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు నర్సింహారావు అన్నారు. శనివారం మండలంలోని అంచన్‌పల్లి, కప్లాపూర్, గంగారెడ్డిపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మొగులయ్యగౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు ఆశన్న, చెన్నారెడ్డి, లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, కేశవులు, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీలో అటెండర్లకు ప్రమోషన్లు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఆర్అండ్‌బీ శాఖలో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఆరుగురు అటెండర్లకు ప్రమోషన్లు లభించాయి. ఈ మేరకు శనివారం ఆ శాఖ ఎస్ఈ రాజేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు పొందిన వారిలో మల్లేశ్, షహనాజ్, సాధిక్, ఎండీ రియాజ్, శ్రావణి, రమేశ్ ఉన్నారు. అనంతరం వీరు ఎస్ఈని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ప్రమోషన్లు పొందిన ఉద్యోగులను అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎస్ఈ రమేశ్, మౌర్య, అభినిత్, పురుషోత్తం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

23న బంద్



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన నిర్వహిస్తున్న విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు శనివారం బాలికల జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. నాయకులు రాజు, సీతరాం, లక్ష్మణ్, నందు, సాయి, శేఖర్, అరుణ్, అరవింద్, జీవన్, దినకర్ పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఒకరికి గాయాలు

అడ్డాకుల: మండలంలోని శాఖాపూర్ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. గుడిబండకు చెందిన శ్రీనివాసులు కొన్నాళ్ల నుంచి మహబూబ్‌నగర్‌లో నివాసముంటున్నాడు. వ్యవసాయ పనులు చేయించడానికి బైక్‌పై గుడిబండకు వస్తుండగా శాఖాపూర్ సమీపంలో వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శ్రీనివాసులుకు గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. బాధితుడి సోదరుడు సతీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

చైతన్య స్కూల్‌లో బోనాలు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో శనివారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో దేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేసి, పోతరాజుల వేశాధారణతో బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీధర్, మనోహర్, సౌమ్య, అఖిల, నాగలక్ష్మి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న జడ్చర్ల జూనియర్ సివిల్ జడ్జి నిహారిక

జడ్చర్ల టౌన్: విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జడ్చర్ల జూనియర్ సివిల్ జడ్జి నిహారిక సూచించారు. శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై గౌరవం ఉండాలన్నారు. చెడు అలవాట్లు, ప్రలోభాలకు లొంగరాదన్నారు. కొంతమంది అమ్మాయిలు ప్రలోభాలకు లొంగి ఇళ్లల్లోంచి వెళ్లిపోతున్నారని, వారిని తీసుకొచ్చి తమ ముందు నిలబడితే పలానా అబ్బాయి నచ్చాడు అందుకే వెళ్లిపోయామని బదులిస్తారని, వాస్తవానికి 18ఏళ్లు వచ్చే వరకు పెళ్లి చేసుకునే వీలు లేదని తెలిసినా తప్పు చేస్తుంటారన్నారు. దానివల్ల ఇరు కుటుంబాలు ఇబ్బందులపాలవుతాయని గుర్తించాలన్నారు. అందుకే వ్యామోహాలు, ప్రలోభాలకు లొంగకుండా చదువుపైనే దృష్టిపెట్టి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చట్టాల గురించి పూర్తి అవగాహన పెంచుకోవాలని, అదేవిధంగా మన బాధ్యతలు సక్రమంగా నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ జయప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, అధ్యాపకులు రామకృష్ణగౌడ్, రఘురాం, న్యాయవాదులు మాలిక్ షాకీర్, ఖాజాఇష్తెకార్, ప్రశాంత్, శంకరాచారి, పురుషోత్తం, సాహితి, పాండుకుమార్, విజయ్‌కుమార్, శ్రీకాంత్, కౌసర్, అజర్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా మాదిరి ఎన్నికలు



మాదిరి ఎన్నికల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని మనికొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాదిరి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు తరగతులను ఒక్కో నియోజకవర్గంగా మొత్తం ఐదు నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహించారు. ఓటింగ్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానమంత్రిగా శిరీష్, మంత్రులుగా పూజిత, శివాని, గాయత్రి, సాయికుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రవికుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల వ్యవస్థ, ప్రజాస్వామ్యం, ఓటుహక్కు వినియోగంపై విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మాదిరి ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటయ్య, నర్సప్ప, కల్యాణి, మధుసూదన్, జగదీశ్‌గౌడ్, వెంకటేశ్, అనిత, మల్లేశ్, హన్మంతు, అక్తర్ హుస్సేన్, గోపీకృష్ణ, శ్రీరాములు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛను హామీని నెరవేర్చాలి



మాట్లాడుతున్న నాయకులు

మహమ్మదాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు ఇచ్చిన పింఛన్ పెంపు హామీని నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి భిక్షపతి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో దివ్యాంగుల హక్కుల కోసం ఆదివారం నిర్వహించే సమావేశానికి దివ్యాంగులు హాజరు కావాలని కోరారు. ఎన్నికల్లో దివ్యాంగులకు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు మొహం చాటేసిందని తెలిపారు. ప్రభుత్వానికి దివ్యాంగుల బాధలు వినిపించేందుకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాంటి కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణమాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా దివ్యాంగులు ఉదయం 11గంటలకు జిల్లాకేంద్రంలోని క్రౌన్‌గార్డెన్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు రవి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బనకచర్లకు వ్యతిరేకంగా ఉద్యమం



పీయూలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: బనకచర్లపై ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమం తీసుకొస్తామని బీఆర్ఎస్వీ కన్వీనర్ నవీన్‌రాజ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని వాసవీ డిగ్రీ కళాశాలలో తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై విద్యార్థులకు వివరించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ ప్రాజెక్టులు తెలంగాణలో ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అవి ఆంధ్రాకు తరలిపోయే అవకాశం ఉందని, తెలంగాణకు ద్రోహం చేసే కుట్ర జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాశ్, రవి, క్రాంతి, భానుకుమార్, వెంకటేశ్, గణేశ్, అఖిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నీటి దోపిడీని ఆపాలి

ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుపై చేస్తున్న నీటి దోపిడీని వెంటనే ఆపాలని బీఆర్ఎస్వీ పీయూ కన్వీనర్ భరత్‌బాబు పేర్కొన్నారు. పీయూలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా పాలన సాగిందని, తెలంగాణ పచ్చని మాగాణిగా మారిందన్నారు. కానీ ఏపీ ముఖ్యమంత్రి ప్రస్తుతం గోదావరి నుంచి 200 టీఎంసీల నీటిని దోపిడీ చేస్తున్నారని, ఈ కుట్రలను తిప్పకొట్టేందుకు కేసీఆర్ జంగ్ సైరన్ మోగించాలన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, కుమార్, కావేరి, సంపూర్ణ, ఆనంద్, షాలిని తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

దేవరకద్ర: మున్సిపల్ వర్కర్స్‌కు కనీస వేతం అమలు చేయాలని మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షుడు వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శనివారం దేవరకద్రలో జరిగిన మున్సిపల్ యూనియన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీస వేతనం రూ.26వేలకు పెంచడంతోపాటు రెగ్జిన్ కోట్స్, యూనిఫామ్స్, చెప్పులు, నూనెలు ఇవ్వాల ని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర మా జీ అధ్యక్షుడు ఖమరాలి, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, ప్రతినిధులు రాము, నరహరి, యేసు, నర్సింహులు పాల్గొన్నారు.

పీయూలో నాలుగు హాస్టళ్లకు చీఫ్ వార్డెన్‌గా కృష్ణయ్య

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో నాలుగు హాస్టళ్లకు చీఫ్‌వార్డెన్‌గా కృష్ణయ్యను ని యమిస్తూ వీసీ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు బా లికలు, రెండు బాలుర హాస్టల్స్‌కు ఆయన చీఫ్‌వార్డెన్‌గా బా ధ్యతలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కార్యక్రమంలో రిజిస్ట్రార్ రమేశ్ బాబు,ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్రకిరణ్ పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తం

చిన్నచింతకుంట: సీజనల్ వ్యాధులపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ డాక్టర్ శిరీష సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్‌వైజర్ శ్రీనివాసులు, ఏఎన్‌ఎం పద్మ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: సీసీరోడ్డు నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక భూలక్ష్మీకాలనీలో కొనసాగుతున్న సీసీరోడ్డు పనులను శనివారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పనులను పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్‌పీ వెంకటేశ్, సురేందర్‌రెడ్డి, సిరాజ్‌ఖాద్రీ, సీజే బెన్‌హర్, శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌రెడ్డి, కాలనీ వాసులు రామిరెడ్డి, బాలరాజు, నరసింహారెడ్డి, పెంటయ్య, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘దళితుల భూములు తిరిగి అప్పగించాలి’

మహబూబ్‌నగర్ రూరల్: దళితుల భూముల్లో ఫారెస్టు మొక్కలు నాటడం ఎంతవరకు సమంజసమని సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు ప్రశ్నించారు. స్థానిక ధర్నాచౌక్‌లో దళితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 6వరోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని సీపీఎం నాయకులు సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏనుగొండకు చెందిన 25దళిత కుటుంబాలు 50ఎకరాల అసైన్డ్ భూమిని నాలుగు తరాలుగా సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ మధ్య దళితులను బెదిరించి వారు సాగులో ఉన్న భూమిని ఫారెస్టు అధికారులు ఆక్రమించుకొని మొక్కలు నాటడం జరిగిందని, ఆ భూమిని తిరిగి దళితులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. దళితులకు అన్యాయం జరుగుతుంటే సీపీఎం, ప్రజా సంఘాలు చూస్తూ ఊరుకోవని హెచ్చరించారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ (టీఎస్) దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యంరాజు తదితరులు పాల్గొన్నారు.

‘అసత్య ఆరోపణలు మానుకోవాలి’

జడ్చర్ల: స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాజీ మంత్రి లక్ష్మారెడ్డిపై చేస్తున్న అసత్యపు ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడ రఘుపతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తాము అడిగిన ప్రశ్నలకు సూటిగా జవాబు ఇవ్వలేక దాటవేయడం సరికాదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రతి సందర్బంలో నిరాధారమైన ఆరోపణలు చేయడమేగాక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రతిసారి ఏదో ఒక కొత్త అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి గందరగోళం సృష్టించడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలపై పూర్తి సమాచారంతో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బురదజల్లే కార్యక్రమాలకు స్వస్తి పలికి అభివృద్ధి, ప్రజాసమస్యలపై దృష్టిసారిస్తే మంచిదన్నారు.

ఎమ్మెల్యే చెప్పిందేంటీ.. చేస్తుందేంటి?

మిడ్జిల్: ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ఇతర పార్టీ నాయకులను తమ పార్టీలో చేర్చుకోమని మరీ విలేకరుల సమావేశాలు పెట్టి ప్రగల్భాలు పలికి.. నేడు జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌ను ఎందుకు పార్టీలో చేర్చుకున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండుయాదవ్ ప్రశ్నించారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన లేదని.. ఎమ్మెల్యే మాటలను చూసి నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ సుదదర్శన్, నాయకులు బాలు, శ్రీనువాస్‌గౌడ్, జంగారెడ్డి, నర్సింహారెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ కార్యదర్శికి ఫిర్యాదు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: మహబూబ్‌నగర్ అర్బన్ మండలం ఎంఈఓ పోస్టు లేనిది అధికారిగా ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్ ఎలా కొనసాగుతారని, వెంటనే మార్చాలని కోరుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు హైదరాబాద్‌లో విద్యాశాఖ కార్యాదర్శి నవీన్‌నికోలస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్, నాగరాజు, రాష్ట్ర అధ్యక్షుడు కిశోర్‌కుమార్, శ్రీనివాసులు, చంద్యా, ఆంజనేయులు, దివాకర్, హరిచందర్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు

నవాబుపేట: మండలంలో యూరియా కొరత లేదని ఏఓ కృష్ణకిశోర్ తెలిపారు. కాగా ఇకనుంచి ప్రైవేట్ దుకాణాలకు యూరియాను కేటాయించకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే రైతులకు సరఫరా చేసేలా చూస్తామని వివరించారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో శనివారం ఒక్కరోజే వేయి బస్తాలు, ప్రైవేట్, ఆగ్రోస్ కేంద్రాల్లో మరో వేయి బస్తాల యూరియాను రైతులకు అందించామని తెలిపారు. ఎరువుల విషయంలో రైతులు క్యూలైన్లు కట్టగా వాటిని కవర్ చేసేందుకు వచ్చిన ఓ టీవీ జర్నలిస్టుపై ఏఓ దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. అతడు వీడియో కవరేజ్ చేసిన అనంతరం భోజనం చేస్తుండగా ఎవరు నీవు, పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటూ.. దూషిస్తూ కొట్టబోయాడని సోషల్ మీడియాలో వైరలైంది. ఈ విషయమై ఏఓను వివరణ కోరగా యూరియా కోసం రైతులు వేచిఉండగా ఒక వ్యక్తి వచ్చి వారిని రెచ్చగొట్టడం చూసి ఎవరని ప్రశ్నించానే తప్పా.. ఎలాంటి గొడవ పెట్టుకోలేదని వివరించాడు.

దుప్పల్లి శ్రీరాములుకు ప్రతిభా పురస్కారం



జడ్చర్ల టౌన్: సురవరం ప్రతాప్‌రెడ్డి విశ్వవిద్యాలయం వివిధ రంగాల్లో సేవలు అందించిన 2024 ప్రతిభా పురస్కారం జడ్చర్లకు చెందిన దుప్పల్లి శ్రీ రాములుకు దక్కింది. నాటకరంగంలో విశిష్ట సేవ లు అందించినందుకు ప్రతిభాపురస్కారం అందింది. శనివారం సాయంత్రం హైదరాబాద్ డా.ఎన్‌టీఆర్ కళామందిరం తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. దుప్పల్లి శ్రీరాములుకు ప్రతిభాపురస్కారం రావడంపై పట్టణవాసులు అభినందనలు తెలియజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నచింతకుంట: కొకుంట్ల మండలం అప్పంపల్లిలో ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. గ్రామానికి చెందిన మండ్ల ఆశన్న, తిర్మలాపురం రాములు కాలుకు తీవ్ర గాయాలు కాగా.. చిత్తనూరు మురళీమోహన్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ.. మాహబుబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. అందుకు సీఎం సహాయ నిధినుంచి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామాధ్యక్షుడు బోయ నర్సింహులు, నాయకులు సుదర్శన్, శ్రీనివాస్‌రెడ్డి, సీతన్న, శాంతిరెడ్డి, నాగిరెడ్డి, హాజీబాబా ఉన్నారు.

మొక్కలు నాటిన ఆలయ సిబ్బంది



దేవరకద్ర: మండలంలోని చిన్నరాజమూర్‌లో ప్రసిద్ధి చెందిన ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆలయం జాతర మైదానంలోని చుట్టుపక్క ల మొక్కలను నాటారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ రాఘవేంద్రచార్యులు, మధుసూదన్‌రెడ్డి, ఆలయ సిబ్బంది, పూజారులు పాల్గొన్నారు.

మత్తడి దూకిన పర్ధిపురం చెరువు



అలుగు పారుతున్న పర్ధిపురం రిజర్వాయర్

చిన్నచింతకుంట: చిన్నచింతకుంట మండలం పర్ధిపూరం చెరువు శనివారం మత్తడి దూకింది. గతనెల 2వ తేదీన ఉంధ్యాల పంపుహౌస్ నుంచి జూరాల నీటిని కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేశారు. ముందుగా పర్ధిపురం చెరువుకు నీరు తరలించారు. అనంతరం అక్కడినుంచి తీలేరు పంపుహౌజ్ ద్వారా కోయిల్‌సాగర్‌కు తరలించారు. అయితే ప్రస్తుతం తీలేరు పంపుహౌజ్ సాంకేతిక సమస్యలు ఏర్పడి నీటి తరలింపు నిలిచింది. దీంతో పర్ధిపురం చెరవు పూర్తిస్థాయిలో నిండి అలుగు పారుతున్నట్లు ఇరిగేషన్ ఏఈ కిషన్ తెలిపారు.